# ఇదో రకం హత్య

రాజ్యలక్ష్మి కోలాస్కర్

సాయంత్రం ఆరు గంటలవుతుంది.

ఉస్సురనుకుంటూ ఇంటిముందు సైకిలు దిగాడు శంకర్రావు.

"నాన్నొచ్చింది నాన్నొచ్చింది" చప్పట్లు కొట్టుకుంటూ చిన్ని నోటినిండా నవ్వుతూ ఎదురొచ్చిన రెండున్నర సంవత్సరాల ప్రవీణ్‌ని చూస్తూనే అతని ముఖంలో అలసట మాయమై చిరునవ్వు చోటుచేసుకుంది. సైకిలు లోనపెట్టి కొడుకుని ఎత్తుకున్నాడు. షర్బత్ గ్లాసుతో ఎదురొచ్చింది సతీమణి సావిత్రి.

"ఏమిటి విశేషం? ఈరోజింత ప్రాంప్ట్‌నెస్?" కుర్చీలో కూర్చుంటూ అందుకున్నాడు గ్లాసు.

"ఏమి చమత్కారం మాటలు! ఎవరైనా వింటే నేను మిమ్మల్ని మాడ్చి చంపేస్తున్నాననుకుంటారు".

"సరదాగా అన్నానోయ్? ఎందుకంత దెప్పు మాటలు"

షర్బత్ తాగేసి ప్రవీణ్‌తో ఆడుకోవటం మొదలెట్టాడు శంకర్రావు. నెమ్మదిగా తన డిమాండ్ బయటపెట్టింది సావిత్రి.

"ఏమండీ! రేపు నేనూ, శ్రీలక్ష్మి సినిమాకి వెళ్తామండీ".

"అలాగే"

"పూర్తిగా వినండీ! అది మార్నింగ్‌షో రేపే ఆఖరిరోజు. చాలా మంచిసినిమా. ఎన్నాళ్ళుగానో వెళ్ళాలనుకుంటూంటే మా ఇద్దరిలో ఎవళ్ళకో ఒకళ్ళకి కుదరటంలేదు. రేపు మీరు హాఫ్‌డే లీవ్ తీసుకోండి ప్లీజ్".

శంకర్రావుకి సినిమాలు చూడడం ఇష్టముండదు. అందుకని సావిత్రి సామాన్యంగా ఇల్లుగల వాళ్ళమ్మాయి శ్రీలక్ష్మితో కలిసి వెళ్తుంది. ప్రవీణ్‌ని తీసికెళ్తే అరగంట కన్న ఎక్కువసేపు సినిమా చూడనివ్వడు. శంకర్రావు దగ్గర వదిలేసి 6 గంటలాటకి వెళ్తారు సాధారణంగా!

"సావిత్రి! ఈ ఒక్కసారికీ వాణ్ణి నీతో తీసుకెళ్ళు. ఇన్స్పెక్షను వస్తోందని చెప్పానుకదా! చాలా పని పెండింగులోవుంది."

"వాణ్ణి తీసుకుని వెళ్ళినా ఒకటే వెళ్ళకపోయినా ఒకటే. అయినా హాఫ్ డేయేకదా"

"ప్రొద్దున్న మనసు ఫ్రెష్‌గావుండి పని చురుకుగా సాగుతుంది సావిత్రి! మధ్యాహ్నం రెండు దాటాక వెళితే ఏపనీ అవదు. వేరే సినిమాకి వెళ్ళకూడదూ"

"నేనేదో సినిమాలకోసం ముఖం వాచిపోతున్నట్లు మాట్లాడుతున్నారండీ! ఈ సినిమా చాలా బాగుందని అందరూ అంటుంటే ఎంతగానో మనసు పడ్డాను. ఇంతకుముందెప్పుడైనా ఇలా అడిగానా మిమ్మల్ని! ఇన్నాళ్ళకో శివరాత్రిలాగా అడక్క అడక్క ఇంత చిన్న విషయం అడిగితే ఎంత రాద్ధాంతం చేస్తున్నారు!" సావిత్రి కోపంతోపాటు గొంతు పెరిగిపోతోంది. ప్రవీణ్ బిక్కముఖంతో ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తున్నాడు.

"సావిత్రీ! నన్నంటూనే నువ్వూ ఎంత సిల్లీగా మాట్లాడుతున్నావు? నీ సినిమా కోసం నేను శెలవు పెట్టాలా? అదీ ఇన్స్పెక్షను ముందు. ఏ బ్లాక్‌మార్కు లేకుండానే ప్రమోషన్ రావటం అతి కష్టంగా వుంది. ఇంక ఫైల్స్ పెండింగ్‌లో పెడితే జీవితాంతం ఇలాగే గొర్రె తోక బతుకు బతకొచ్చు. సారీ!"

సావిత్రికి మాట్లాడే అవకాశమివ్వకుండా చెప్పేసుకుని "నేనూవస్తానని" వెంటబడిన కొడుకుని ఎత్తుకుని బయటకెళ్ళిపోయాడు. పార్కుకి వెళ్ళి అక్కడ పిల్లల మధ్య ప్రవీణ్‌ని వదిలేసి వాళ్ళ ఆటలని చూస్తూ కూర్చున్నాడు.

బాగా చీకటి పడ్డాక ఇంటి ముఖం పట్టాడు. నాలుగైదుసార్లు తలుపు తట్టాక ధుమధుమలాడే ముఖంతో తలుపు తీసి రివ్వున వెనక్కి తిరిగి మంచంమీద పడుకుంది సావిత్రి. తండ్రి చేతుల్లోంచి జారిపోయి తల్లిమీద పడ్డాడు ప్రవీణ్.

"అమ్మా! ఆకేసింది. అన్నం పెత్తు! అన్నం!"

శంకర్రావు వంటింట్లోకెళ్ళి చూసాడు. వంట చేసిన జాడ లేమీ కన్పించలేదు.

సావిత్రి ఎంతకీ లేవకపోయేసరికి ప్రవీణ్ రాగం లంకించుకున్నాడు. టపటపా వాడి చెంపలు వాయించేసింది "నువ్వొక శనిగ్రహానివి నా ప్రాణానికి! ఏ సరదా లేక పోయినా చాకిరీ

**శంకర్రావుకి చాలా సేపటి వరకు ఏమనటానికి తోచలేదు. సావిత్రి తెలివి తక్కువ తనానికి నవ్వాలో కోపం తెచ్చుకోవాలో తెలియలేదు. ఇంటికి ఎవరో వచ్చారు. భోజనాలు అయ్యాక మళ్ళీ విషయం కదిలించింది సావిత్రి.**



మాత్రం తప్పదు. పోయి మీ బాబునడుగు!" వాణ్ణి విసురుగా తోసేసింది. శంకర్రావు ఒక్కంగలో వచ్చి పట్టుకోకపోయినట్లయితే వాడి తల చిట్లేదే!

శంకర్రావుకి పిచ్చికోపం వచ్చేసింది.

"నువు మనిషివా? దున్నపోతువా? నీ సరదా తీరలేదని పసివాణ్ణి చావగొడతావా? కొడుకు నీ ప్రాణానికి శనిగ్రహం. కొడుక్కీ భర్తకీ వంట చేసి పెట్టటం చాకిరీ! మరింకా ఎందుకున్నావిక్కడ? ఫో బయటకి! పోయి నీ యిష్టమొచ్చి నన్ని సినిమాలు చూడు. నీ సరదా తీరేలాగా ఊరేగు."

ఒక్క క్షణం సావిత్రికి నోట మాటరాలేదు.

"పోతానండి! మీరిన్ని మాటలన్నాక ఇంకా ఇక్కడే పడివుండటాన్కి నాకు సిగ్గు అభిమానం లేవనుకున్నారా?" గబుక్కున దొడ్లోకి పరిగెత్తి పచ్చిగన్నేరు చెట్టునుంచి అరడజను కాయలు తెంపుకొచ్చి పప్పులు తీయటం మొదలెట్టింది.

శంకర్రావు కోపం చప్పున చల్లారిపోయింది. దాని స్థానంలో భయంచోటుచేసుకుంది. ప్రవీణ్‌ని వదిలేసి సావిత్రి చేతిలోంచి గన్నేరు కాయలు లాక్కోవటానికి ప్రయత్నించసాగాడు. అందనివ్వకుండా సావిత్రి, అందుకోవటానికి శంకర్రావు రెండు నిమిషాలు తీవ్రంగా పెనుగులాడారు. తల్లితండ్రుల్ని ఆవిధంగా చూసి ప్రవీణ్ పెద్దగా ఏడవటం మొదలెట్టాడు. ఆఖరికి శంకర్రావు కాయలన్నీ లాగేసుకుని అవతల పారేశాడు. దొడ్డితలుపు,వీధితలుపు తాళం పెట్టేశాడు.

రొప్పుతూ అంది సావిత్రి "ఎందుకు పారేశారు? మీరేకదా పొమ్మన్నారు? ఈదారి తప్పితే నాకు ఇంకేం దారుంది? నన్ను నేను పోషించుకోగలశక్తి, నన్ను భరించేదిక్కు నాకు లేవని తెలిసీ పొమ్మంటె ఆ మాటలకర్థమేమిటి? ఇప్పుడంటే లాక్కున్నారు. అనుక్షణం మీరు నాతో వుండరుకదా? తప్పని సరిగా పోతానండీ! అదీ రెండ్రోజుల్లోగా!"

వణికే చేతుల్తో సావిత్రి చేతులు పట్టుకుని దీనాతి దీనంగా ప్రాధేయపడసాగాడు శంకర్రావు. "సావిత్రీ! కోపంలో ఏదో అనేశాను. దాన్ని పట్టుకొని నువ్విలా చెయ్యటం బాగుందా? నేను మనిషిని కాదా? నాకు కోపం రాదా? మాట జారదా? నీకు కోపం వచ్చినప్పుడు నన్ను ఎన్నెన్ని మాటలంటావు? ఈఒక్కసారికీ క్షమించు సావిత్రీ! ప్లీజ్! ఇంకెప్పుడూ అలా అనను. వెళ్లిపోనని ప్రమాణం చెయ్యి! చెయ్యవా? ఎంత బతిమాలినా సావిత్రి నోరు విప్పలేదు. ఆమె

కళ్ళల్లో ఎంతం సడలలేదు. ప్రవీణ్ ఏడుపు పెరిగిపోతోంది.

"సావిత్రి! నువు కొంచెం సేపు పడుకో! నేను వీణ్ణి నిద్రపుచ్చుతాను తర్వాత మాట్లాడుకుందాము." సావిత్రిని చెయ్యిపట్టి తీసుకెళ్ళి మంచంమీద పడుకోబెట్టాడు. ప్రవీణ్ చేతిలో ఒక బిస్కెట్ పెట్టి త్వరత్వరగా కుక్కర్ పెట్టాడు. అది అవ్వగానే వాడికి అన్నం పెట్టేసి పడుకోబెట్టాడు.

సావిత్రి కళ్ళుమూసుకుని పడుకుని వుంది నెమ్మదిగా ఆమెపక్కన కూర్చుని అన్నాడు శంకర్రావు "సావిత్రీ! అన్నం తిందాం రా!"

"పోయేదానికి తిండెందుకండీ! మీరు వెళ్ళి తినండి"

"సావిత్రి! ఇంకా కోపం పోలేదా?"

"పెళ్ళాం కాష్టం చల్లారకుండానే మళ్ళీ పీటల మీద కూర్చుంటారు మగాళ్ళు.! మీరు అలాగే చేస్తారేమో! నా చీరెలు మాత్రం మా చెల్లెలుకివ్వండి. మీ ముద్దుల రెండో భార్యకు మాత్రం ఇవ్వకండి"

శంకర్రావు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి "సావిత్రీ! ఏం చేస్తే క్షమించానంటావు? నీ కాళ్ళుపట్టుకోనా?" అంటూనే ఆమె పాదాల మీద చెయ్యివేశాడు. కాళ్ళు వెనక్కి జరుపు కుంది రెండు నిమిషాల తర్వాత లేచి కూర్చుంది "పదండీ అన్నం తిందాము"

"ముందు నువ్వు వాడి తలమీద చెయ్యివేసి ప్రమాణం చెయ్యి ఎటువంటి, అఘాయిత్యం చెయ్యనని"

ప్రమాణం చేసింది సావిత్రి. థ్యాంక్యూ" గొణిగినట్లుగా అన్నాడు. రెండు మూడు గంటల టెన్షన్ ఒక్కసారిగా తొలగింది దానితోపాటే అతని అణువణువులో శక్తి ఏదో అదృశ్యహస్తం లాగేసినట్లయి పోగా మంచంమీద వెనక్కివాలి పోయాడు. కళ్ళల్లో నిండిన నీళ్ళు పక్కలకి జాలువారాయి. అయిదు నిమిషాలయ్యాక లేచారు. ఇద్దరూ అన్నం తిన్నారు. సావిత్రి వెంటనే నిద్రపోయింది. శంకర్రావుకి మాత్రం ఎంత ప్రయత్నించినా నిద్ర రావటం లేదు. బాబు పుట్టిన కొత్తల్లో జరిగిన సంఘటన అతని కళ్ళ ముందు కదిలింది.

అప్పుడు బాబుకి మూడు నెలలుంటాయేమో! ఒకరోజు శంకర్రావు ఇంటికొచ్చేసరికి సావిత్రి మహా వుత్సాహంగావుంది. భర్తకి షర్బత్ ఇచ్చి తన వుత్సాహానికి కారణం వివరించింది. సావిత్రి స్నేహితురాలొకామె ఒక ప్రైవేట్ స్కూల్లో నర్సరీ టీచర్‌గా పనిచేస్తోంది. భర్తకి ట్రాన్స్‌ఫర్ కావటంతో రిజైన్ చేసేసి వెళ్తూ సావిత్రిని ఆ వుద్యోగానికి ప్రయత్నించమని సలహా ఇచ్చిపోయింది. సావిత్రి ఆమర్నాడే పసివాణ్ణి పక్కింటి ముసలావిడ కప్పగించి ఆ స్కూలుకెళ్ళి ఉద్యోగం సంపాయించుకొచ్చింది. వారం రోజుల్లో జాయినవ్వాలి. శంకర్రావు నిర్ఘాంతపోయాడు.

"నీకేం క్వాలిఫికేషనుందని ఆ ఉద్యోగమిచ్చారు సావిత్రీ?"

సావిత్రి ఇంటర్ ఫెయిలయింది.

"మూడేళ్ళ పిల్లలకి చెప్పే చదువుకి నా క్వాలిఫికేషను చాలదా ఏమిటి? అయినా అది ప్రైవేట్ స్కూలుకదండీ!"

"జీతమెంత?"

"రెండువందల యాభై"

"మరి బాబు సంగతేమిటి?"

"అవన్నీ ముందే ఆలోచించానండీ! ఒక పనిమనిషిని కుదుర్చుకున్నాను. వందరూపాయలివ్వాలి. ప్రొద్దున్న ఏడింటికొచ్చి సాయంత్రం ఆరు గంటలవరకు వుంటుంది. అన్నం తనే తెచ్చుకుంటుంది.

శంకర్రావుకి చాలా సేపటివరకు ఏమనటానికి తోచలేదు. సావిత్రి తెలివి తక్కువ తనానికి నవ్వాలో కోపం తెచ్చుకోవాలో తెలియలేదు. అతనేదో అనబోతుండగానే ఇంటికెవరో వచ్చారు. వాళ్ళువెళ్ళాక వంట భోజనాలయ్యాక మళ్ళీ విషయం కదిలించింది సావిత్రి.

"సావిత్రి! కొంచెం లోతుగా ఆలోచించి చూస్తే నువ్వు చెయ్యాలనుకున్న ఈ ఉద్యోగం ఎంతసిల్లీగా వుందో నీకే తెలుస్తుంది. పనిమనిషికి వందపోగా నీ జీతంలో మిగిలేది నూటయాభై! అందులో బస్సుఛార్జీలు, నీకు చీరెలు, చాకలి ఇవన్నీ పోతె లాభం నీ శరీరశ్రమ అలసట. అయినా మూణ్ణెల్ల పసివాణ్ణి పనిమనిషి చేతిలో వదిలేసి ఉద్యోగం చెయ్యాల్సిన అగత్యం ఏమొచ్చింది? సావిత్రికి ముక్కుమీదే వుంటుంది



### ఆగుతాను

నౌకాదళంలో చేరిన కొత్త వారికి శిక్షణ యిస్తున్నారు. పదిహేను అడుగుల ఎత్తునుండి నీళ్ళలోకి దూకమంటే దూకలేనన్నాడు జలవాథం.

"నువ్వు ఎక్కిన ఓడ మునిగి పోతుంటే పదిహేను అడుగుల ఎత్తు వుందనుకో అప్పుడెలా" గద్దించాడు ఆఫీసరు.

"ఇంకో పది అడుగులు మునిగేదాకా ఆగుతాను సార్" తక్కువ చెప్పాడు జలవాథం

—డి.సీతాదేవి (తెనాలి).

అందుకని....,



కోసం!"అనుకుంటూనే వున్నాను మీరిలా కుంటిసాకులు లక్షాతొంభై చెబ్తారని! నేను సంపాదించనంతవరకూ మీకు చెప్పకిష్టద తేలులాపడి వుంటాను. సంపాదన మొదలెడ్తే మీజులుంపాగదని మీ బాధ అవునా?"

"పిచ్చి మాటలు మాట్లాడకు సావిత్రీ! ఏదో వేలుకు వేలు సంపాదించే వాళ్ళలాగా పోజులు. ఎనిమిది గంటలకి కొంపవదిలేసి నాలుగు గంటలకి నువ్వొస్తావు. తొమ్మిది గంటలకు నేను పోతాను. ఈలోపు పిల్లాడికేమైనా అయితే పనిమనిషేం చేస్తుంది? అయినా నర్సరీ క్లాసులు మానేజ్ చెయ్యటం ఆషామాషీ అనుకుంటున్నావా?"

"మాట మాట్లాడితే పిల్లాడు అంటూ వాడి దపక ఒకటి. తల్లిగా నాకెంత బాధ్యతవుందో తండ్రిగా మీకు అంతే బాధ్యతవుంది. అంత అనురాగముంటే మీరే వుద్యోగం మానేసి వాణ్ణి చూసుకోండి. నేను వుద్యోగం చేస్తాను. మొగుడూ పెళ్ళాల బాధ్యతలివి. అని ఎక్కడా రూల్సు వ్రాసిలేవుకదా?"

"అలాగే కూర్చుంటాను మరి నువు తెచ్చే రెండు వందలయాభై రూపాయలతో అందరం పచ్చగడ్డికొనుక్కుతిందాము. అదీ వస్తుందో రాదో?

భర్త వెటకారంతో సావిత్రికి ఒళ్ళుమండి పోయింది. తీవ్రంగా అడిగింది "అయితే ఏమంటారు?"

"నేనేమన్నా అంటేనువు వింటావా! నువ్వు వుద్యోగం చెయ్యటం నాకిష్టంలేదు. కాదూ కూడదూ చేస్తానంటే నాలుగుతన్ని ఇంట్లో కూర్చోబెట్టటాన్కి నువు చిన్నపిల్లవుకాదు. నీ ఇష్టమొచ్చినట్లు చేసుకో!"

సావిత్రికి ఉక్రోషంతో పిచ్చెక్కిపోయింది. పెళ్ళాం ఎంత సేపూ వంటింట్లో మగ్గిపోతే మీకు సంతోషం. బయటి ప్రపంచం చూస్తే ఆలోచనాశక్తివస్తే మీకు ఊడిగం చెయ్యదేమోనని భయం. కూపస్త మండూకంలాగా ఈవెధవ బతుకు బతికే బదులు చావటం మేలు" అంటూనే బాబు మందులుపెట్టె అలమార దగ్గరకెళ్ళింది. బాబు రెండు మూడు రోజులు తెల్లవార్లూ నిద్రపోకుండా ఏడుస్తుంటే డాక్టరు నిద్రరావటానికి "ఫినర్గాన్" అనే సిరప్ ఇచ్చారు. అందులోరెండు మూడు స్పూన్లు వాడారేమో! ఆసీసా తీసుకుని అందులో మందంతా గటగటా తాగేసింది. ఆమెవెనుకే వచ్చిన శంకర్రావు వారించేలోగానే! సీసా పారేసి విసురుగా వెళ్ళిపడుకుంది. మీకళ్ళుచల్లబడ్డాయిగా ఇంక తోలుబొమ్మలాగా ఆడే పెళ్ళాన్ని తెచ్చుకోండి"అంటూ కళ్ళు మూసుకుంది.

కళ్ల సంగతేమోకాని, శంకర్రావుకి కాళ్ళు చేతులూ చల్లబడిపోయాయి. గబగబ బట్టలేసుకుని సావిత్రి "పిన్నిగారూ"అనిపిల్చే పక్కింటి ముసలావిడ దగ్గరకి పరిగెత్తుకెళ్ళాడు.

"పిన్నిగారూ! మీరుఉన్నపళంగా మా యింటికి రావాలి"దాదావు ఏడుస్తున్నట్టుందతని గొంతు. గబగబ వచ్చేసిందావిడ

"పిన్నిగారూ!ఏదో మాటా మాటా వస్తే అది నిద్రమందు మింగేసింది నేను దాన్ని డాక్టరు దగ్గరికి తీసుకెళ్తాను. మీరు కాస్త పిల్లాడ్ని చూస్తుండండి"

పెద్దావిడ బుర్ర పనిచేసింది "ఏమందు బాబూ"

"పిల్లాడి నిద్రమందు పిన్నిగారూ!"

"ఎంతసేపయింది?"

"అయిదు నిమిషాలవుతుందేమో"

"అయితే నువ్వేం ఖంగారు పడకు" అంటూనే ఆవిడ చకచక స్టౌ అంటించి వేణ్ణీళ్ళుచేసింది. అందులో దిట్టంగా సబ్బు కరిగించి ఇద్దరూ కలిసి బలవంతంగా సావిత్రిచేత త్రాగించారు. పొట్టలోవున్నదంతా, తిన్న అన్నంతోసహా కక్కేసింది సావిత్రి. మళ్ళీ ఇంకోసారి అదే ప్రొసెస్ రిపీట్ చేయించి ఒకగంటసేపు అక్కడేవుండి ఇద్దర్నీ మందలించి ఇంటికెళ్ళిందావిడ.

వారం రోజుల తరవాత తనే తీసుకెళ్ళి సావిత్రిని స్కూల్లో జాయిన్ చేశాడు. సావిత్రి రెండునెలలు కూడా చెయ్యకుండా మానేసింది. పనిమనిషి అశుభ్రతవల్ల బాబుకి ఇన్ఫెక్షన్ వచ్చి నానా యాతనా పడ్డారు. బంతిలాంటి పిల్లాడు పుల్లలాగా అయిపోయాడు. పది రోజులు రావలసిన పాలడబ్బా నాలుగు రోజులకే అయి పోయింది. ఇంట్లో వంటసామానూ అంతే! సావిత్రివి రెండు జాకెట్లు మాయమయ్యాయి. వీటన్నిటికీ తోడు




పక్షులు

"ప్రతేకంగా నన్ను చూడడానికి వచ్చినందుకు థాంక్స్ డాక్టర్" నీరసంగా అన్నాడు రోగి

అబ్బెబ్బే..అదేం లేదు ఈ వీధిలోనే మరో పేషెంటున్నాడు. ఒక్క దెబ్బతో రెండు పక్షులు. హ..హ..హ" బిగ్గిరగా నవ్వాడు డాక్టరు.

—డి.సీతాదేవి (తెనాలి)



స్కూల్లో పిల్లలతో కూడా బేజా రెత్తి పోయింది సావిత్రి. ప్రైవేట్ స్కూలేమో ప్రొప్రైయిటర్‌కి వీలైనంత డబ్బు చేసుకుందా మని ఆత్యాశ. నలభైమంది పిల్లలకి ఒకటే టీచర్, ఒక్కటే ఆయా! అందరూ దాదాపు మూడేళ్ళ వయసువాళ్ళు. మొదట్లో పిల్ల లందరూ తమ శక్త్యానుసారం ఏడ్చేవారు. ఆ శబ్దానికి సావిత్రికి, తనకి చెముడొచ్చిందేమోనని అనుమానం వచ్చేసింది. ఏడ్చిఏడ్చి కొంతమంది కక్కుకునేవారు. కొంతమంది స్కూల్లో వదలటానికొచ్చిన తల్లితండ్రుల వెనక పరిగెత్తుకుపోవటానికి ప్రయత్నించేవారు. వాళ్ళతో రన్నింగ్‌రేస్. ఇంతలో కొందరికి నంబర్ వన్, మరొకడికి నంబర్ టూ వచ్చేస్తుంటాయి. హడలిపోయి మానేసింది. "నేను చెప్పలా" అన్లేదు శంకర్రావు మళ్ళీ ఏం మింగుతుందో అనే భయంతో!

* * *

ఎప్పటికో నిద్రపోయాడు శంకర్రావు. మర్నాడు శ్రీలక్ష్మిని సావిత్రిని స్వయంగా సినిమాకి పంపించి వచ్చాడు.

రోజులు నెమ్మదిగా గడుస్తున్నాయి. శంకర్రావు ఆఫీసులో మరో ముగ్గుర్ని కూడ గట్టుకుని రోజూ సాయంత్రం ఏడింటినుంచి తొమ్మిదింటివరకు బ్రిడ్జి ఆడటం వ్యాపకంగా పెట్టుకున్నాడు. ఇలా అయితే పొరపాటునకూడా సావిత్రితో వాదం పెట్టుకునే అవకాశంరాదనే ఉద్దేశ్యంతో! పాపం శంకర్రావు! అలా పది రోజులు ప్రశాంతంగా గడిచాయేమో!

ఆరోజు ఎప్పటిలాగా షర్బత్ తాగేసి బయట పడబోతున్న భర్తని చెయ్యిపట్టుకుని ఆపి తలుపేసింది సావిత్రి. మూసిన తలుపును ఆనుకుని తీక్షణంగా ప్రశ్నించింది. "ఏమిటి మీ ఉద్దేశ్యం? నా ముఖంచూడటమే మీకు బాధగా వుందా? నాకూ ఒకమనిషి తోడు అవసరం అనే జ్ఞానం మీకుందా అసలు?"

శంకర్రావు మాటలకోసం వెతుక్కుంటూ ఆమె వంకే చూస్తుండిపోయాడు.

"రోజన్నమాసం ఏడి అల్లరి ఆకతాయితనంతో నాకు పిచ్చెక్కిపోయేలావుంది. సాయంత్రం మీరొస్తారు, ఏడ్పు తీస్తారు అని పగలంతా ఎదురు చూస్తూకూర్చుంటాను. మీరేమో నా ముఖం చూడటమే మహాపాపమన్నట్లుగా ముళ్ళ మీదున్నట్లు అయిదు నిమిషాలు గడిపివెళ్ళిపోతారు. షడ్రుచు భోజనం మెత్తని నిద్ర అన్నట్లుంది మీ వ్యవహారం. ఇంతోటి సంబరానికి ఇంట్లో భార్యెందుకు? పిల్లలెందుకు? ఆయినా ఇది మీయిల్లు. సామూహికంగా మీకు ఇంట్లో గడపటం అసాధ్యమయితే నేనేవెళ్ళిపోతాను. మీరెందుకు వీధులు పట్టుకు తిరగటం?"

సావిత్రి "వెళ్ళిపోతాను" అనే పదానికి శంకర్రావుకి బాగా అర్థం తెలుసు. నిస్సహాయంగా అన్నాడు. ఇంక వెళ్ళను, సావిత్రి కోపంతెచ్చుకోకు" చెప్పులు విప్పేసి కుర్చీలో కూలబడ్డాడు.

మర్నాడు ఉదయం ఎనిమిదిన్నరవుతోంది. సావిత్రి విసుక్కుంది "ఇంకా లేవరేమిటి ఈ మనిషి! ఆఫీసుకెప్పుడెళ్తారు" మంచం దగ్గర కెళ్ళి శంకర్రావుని కుదపబోయింది. అతని శరీరం మంచులా తగిలిందామె చేతికి. కెవ్వున రాబోయిన కేకనాపుకుని ముక్కుదగ్గర వేలు పెట్టింది. శ్వాస ఆగిపోయింది. దిండుకిందనుంచి తొంగి చూస్తున్న కాగితాలు ఆమెకంటబడ్డాయి. నేల మీద కూలబడి మాటి మాటికి మసకలేస్తున్న కళ్ళు తుడుచుకుంటూ చదవసాగింది.

సావిత్రీ! నిరంతరం ఒక కప్పుకింద మెలగాల్సిన భార్యభర్తల మధ్య మాటా మాటా రావటం సహజం. కోపాలు పెరిగి నోరు జారటం సహజం అనే విషయం నీకు అసలు ఎన్నడూ స్ఫురించదా? ఒకవేళ స్ఫురించినా ఎప్పుడూ—తప్పు ఎవరిదైనా నీదే పైచెయ్యిగా వుండాలనే పట్టుదలా నీకు? మాట మాటకీ చచ్చిపోతానని బెదిరిస్తుంటే నీసంగతేమోకాని భయంతో అనేకసార్లు చచ్చాను సావిత్రి నేను! నీ పట్టుదలతో నిజంగానే మూర్ఖంగా నువ్వేదైనా అయిపోతే ఆ భారాన్ని మోస్తూ జీవించలేను. అలాగని తప్పు నాదైనా కాకపోయినా ప్రతిసారీ ఆత్మాభిమానం చంపుకుని నిన్ను పాదాలు పట్టుకుని వేడుకోలేను. భర్తచేత కన్నీళ్ళు పెట్టించి విజయం సాధించే రాక్షసత్వం నీలోనే చూశాను. క్షణక్షణం నేను చచ్చి పోతానంటూ నువ్వు బెదిరించడం నేను విన్ను కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమాలాడు కోవటం బాబు పెరుగు దలపై ఏవిధమైన ప్రభావం చూపుతుందో కొంచెమైనా ఆలోచించావా?

మనిద్దరికీ సహజీవనం సాధ్యంకాదు సావిత్రీ! అలాగని ఎవరి మానాన వాళ్ళు బ్రతకటం నువుసహించలేవు. కనీసం నన్ను సాధించి సంతృప్తి చెందటానికైనా వారానికోసారి చస్తా నంటూ బెదిరిస్తావు. ఆవిధంగా జీవించటం నాకు సాధ్యంకాదు. అందుకే ఇదొక్కటే పరిష్కారంగా తోచింది నాకు. వారానికోసారి చస్తూ బ్రతికేకంటె ఒక్కసారే చచ్చిపోయి, మంచిగానో చెడ్డగానో నీ మనసులో బ్రతికి వుంటాను. బాబును జాగ్రత్తగా చూసుకో! వాడికి కడసారిగా ముద్దులుపెట్టి మీ ఇద్దరినుంచి వీడ్కోలు తీసుకుంటున్నాను.

-శంకర్రావు.

*

అనుమానం

